**కథ**

# మంచి మనిషి

**సమ ంయం రాత్రి పన్నెండు గంటలు. లారీ నడుపుతున్న బాలు దృష్టి రోడ్డుపైనే ఉంది. అతనికి ఏ ఖుసు తన ఏకాగ్రత ఏమాత్రం సడలినా తనతో పాటు ఎదురుగా వచ్చే వాహనాలలోని మరికొ న్ని ప్రాణాలు కూడా పోయే అవకాశం ఉందని. అంద కే అతను డ్రైవ్ చేస్త న్నప్పుడు తాగడు, అప్పుడప్పుడు తాగడం అలవాటు న్నా.**

ముం ా రోడ్డుపై ఇద్దరు వ్యక్తుల లారీని ఆప మన్నట్లు సైగ చేస్తూ రోడ్డుకు అ ంగా నిలబడ ంతో ్రేక్ వేసి లారీని నిలిపాడు. యిద్దరిలో ఒకరు అబ్బాయి, మరొకరు అమ్మా యి. ఇద్దరూ యుక్త వయసులో ఉన్నారు.

ఆ అబ్బాయి బాలు దగ్గరికి వ - ''చెన్నై వెళ్ళాలి. మమ్మల్ని తీసుకెళతారా? అని అడిగాడు.

''నేనూ చెన్నైకే వెళుతున్నాను కానీ...'' అంటూ ఆ అమ్మాయి వైపు చూశా ం అనుమానంగా.

''ఆ అమ్మాయి తాలూకు మ ుషులు ఏ క్షణంలోనైనా రావొచ్చు. మమ్మల్ని సుకెళ్ళండి ప్లీజ్. బస్సు ఛార్జీకి రెండింతలు ిచ్చుకిస్తాను'' అన్నాడు ఆ అబ్బాయి.

''ఎక్కండి''

ముందు ఆ అమ్మాయిని ఎక్కించి తర్వాత తను లారీలోకి ఎక్కాడు ఆ అబ్బాయి.

లారీ కదిలింది. వాళ్ళ ముఖం ో భయం చూసినా బాలుకు విషయం అర్థమైం .

''లేచిపోయి వస్తున్నారా?'' అ అడిగాడు వాళ్ళను.

''కాదు.. పారిపోయి వస్తున్నాం మేమిద్దరం ప్రేమించుకొన్నాం. చెన్నైకి వెళ్ళి అక్క కపెళ్ళి చేసుకోవాలని అనుకొంటున్నాము'' అబ్బాయి చెప్పాడు.

''చెన్నైలో ఎవరున్నారు?''

''మా అమ్మా నాన్నా. నేను చెన్నైల చదువుకొంటున్నాను''

''ఏం చదువుతున్నావు?''

''ఎం.ఎస్.సి.''

''ఈ అమ్మాయి చదవడం లేదా?

''తను బి.కాం. చదువుతూంది కా లిలో''

''మరి ఆ అమ్మాయి చదువయ ్కే ఈ పని చేసి ఉండాల్సింది మీరు'' అన్నాడు ాలు.

అతను జవాబు చెప్పలేదు.

చెన్నైలో ఉంటున్న అబ్బాయి కావలిలో ఉంటున్న అమ్మాయితో ఎలా పరి యం అయి ప్రణయంగా మారిందో బాలుకు ర్థం కాలేదు. అదే విషయం ఆ అబ్బాయిని అడి తే వివరాలు తెలిసింది

ఆ అ యి పేరు సురేష్. ఊరు చెన్నై. తల్లిదండ్రులు ఉ ్యోగస్థులు. అతనితోపాటు ఎం.ఎస్.సి. చదువుతు ్న ఓ స్నేహితుడు కావలి వాస్తవ్యుడు. అతని ేు గిరి. సురేష్ సెలవుల్లో గిరితో కావలికి వచ్చాడు. ి ఎదురింట్లో ఉన్న లక్ష్మి అనే అమ్మాయితో ేష్ చూపులు కలిపాడు. ఆ తర్వాత మాటలు చేతులు కూడా కలిపాడు. వారం రోజుల వలిలో ఉండి చెన్నై వెళ్ళిపోయాడు. అయితే ోన్ ద్వారా వారి ప్రేమ కొనసాగింది. క్రమంగా ొకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి వచ్చారు. ేసవి సెలవుల్లో తను కావలి వస్తానని, తనతోపా ం చెన్నై వచ్చేస్తే యిద్దరూ పెళ్ళి చేసుకోవచ్చని ం ్యతో చెప్పాడు సురేష్. లక్ష్మి సరేనంది. అనుకొన్న ప్రకారం సురేష్ కావలికి వచ్చి లక్ష్మికి ఫోన్ చేశ ు. తల్లిదండ్రులు నిద్రపోయాక చిన్న సంచిలో ట్టలు సర్దుకొని వీధి చివరకొచ్చి సురేష్‌ను కలి ంది లక్ష్మి. ఆమె తల్లిదండ్రులు జరిగింది తెల ుకొనే లోపు ఊరు దాటాలని తమకు మొదట నిపించిన వాహనాన్ని ఆపి అందులో ఎక్కడం ు రిగింది.

బాలుకి ెందుకో వాళ్ళు చేసిన పని తప్పనిపించింది. ్ర ్ చేస్తూ వాళ్ళ వైపు చూశాడు. ఆ అబ్బాయి నిద్రపోతున్నాడు. నిద్రలో తన తలను ఆ అమ్మాయి భుజంపై ఆనించి తూలుతూంటే ఆ అమ్మాయి అతని తలపై చేతులుంచి తన భుజం ్ర హత్తుకుంది. చూస్తున్న బాలుకు ఒళ్ళు మ ిపోసాగింది. తొమ్మిది నెలలు మోసి, కనిపెంచి తల్లి గురించి ఆలోచించలేదు. ఇన్నేళ్ళూ ంపాదించి పోషించిన తండ్రి గురించి ఆలోచిం లేదు. కొద్దిరోజుల పరిచయం మాత్రమే ఉన్న ప్రియుడికి యిబ్బంది కలగకుండా, అతనికి నిద్రాభంగం కాకుండా ఆమె జాగ్రత్త తీసుకోవడం అతనికి చిరాకు కలిగించింది. 'సినిమాల ప్రభావం' అనుకొన్నాడు. తర్వాత ఆ అమ్మాయితో సంభాషణ ప్రారంభించాడు.

''నీ పేరేమిటమ్మా?''

''లక్ష్మి''

''చక్కటి పేరు. నువ్వు పుట్టగానే యింట్లో మహాలక్ష్మి పుట్టిందని మీ అమ్మానాన్నా సంబరపడి ఆ పేరు పెట్టుంటారు. నువ్వు బాగా చదువుకొని తమ ఆశలు నెరవేరుస్తావని, నీకు మంచి వరుడికిచ్చి పెళ్ళి చెయ్యాలని, మెట్టినింట్లో నువ్వు చక్కగా ప్రవర్తించి తమకు మంచి పేరు తీసుకువస్తావని ఎన్నో కలలు కని ఉంటారు. నువ్వు యిలా లేచిపోయిన విషయం తెలిసి ఎంత షాక్ తింటారో?'' అంటూ ఆమె వైపు చూశాడు. ఆమె కూడా తన తల్లిదండ్రుల గురించే ఆలోచిస్తున్నదని అనిపించింది అతనికి ఆమె ముఖం చూస్తుంటే.

''నిన్ను తన యింటికి పిలుచుకొని వెళుతున్నాడా సురేష్''

''ఇంకా ఆ విషయం ఆయన్ని అడగలేదు''

''తన తల్లిదండ్రులతో విషయం చెప్పాడా?''

''ఇంకా చెప్పలేదు''

''మరెలా? అబ్బాయి తల్లిదండ్రులు అంత సులభంగా యిటువంటి వాటిని అంగీకరించరు. వాళ్ళ పిల్లవాడి గురించి వాళ్ళకు ఆశలు ఉండటం సహజమే కదా. కొంతమంది తల్లిదండ్రులు కట్నం, లాంఛనాలు బాగా వచ్చే సంబంధం కావాలనుకొంటారు. ఇంకొందరు అమ్మాయి అందంగా ఉండి, మంచి కుటుంబంలో ఉన్నదైతే చాలనుకొంటారు. ఉద్యోగానికి, పెద్ద చదువులకు, స్నేహబంధాలకు, కీర్తి ప్రతిష్టలకు ప్రాముఖ్యతనిచ్చేవాళ్ళు ఉంటారు. నీలా తల్లిదండ్రులతో చెప్పకుండా యిల్లు వదిలి పారిపోయి వచ్చే అమ్మాయిల్ని తొంభై తొమ్మిది శాతం తల్లిదండ్రులు తమ కోడలిగా ఆహ్వానించరు''

లక్ష్మి అతనివైపు భయంగా చూసింది.

''వాళ్ళు ఒప్పుకొన్నా ఒప్పుకోకపోయినా తన యింటికే నిన్ను తీసుకెళ్ళమను. హోటల్‌లో ఉంచుతానంటే ఒప్పుకోకు. పోలీస్ రైడింగులూ అవీ ఉంటాయి. నువ్వు ఒంటరిగా ఉన్నా యిబ్బందే. సురేష్‌తో ఉన్నా యిబ్బందే. పైగా పోలీసులు మీ అమ్మానాన్నలకి ఫోన్ చేసి రప్పిస్తారు. వాళ్ళు తట్టుకోలేరు, నిన్ను పోలీస్ స్టేషన్లో చూస్తే. స్నేహితుల గదిలో ఉంచుతానన్నా ఒప్పుకోకు. వయసులో ఉన్న ఒంటరి ఆడపిల్లను చూస్తే బుద్ధిమంతుడికి కూడా బుద్ధులు మారిపోతాయి.''

రోడ్డువైపే చూస్తూ ఆలోచిస్తున్న లక్ష్మి 'ఇతను మంచి డ్రైవరే కాదు, మంచి వక్త కూడా. దృఢ నిశ్చ

మంతో యిల్లు వదిలి వచ్చిన తన్ను మళ్ళీ ఆలోచనల్లో పడవేస్తున్నాడు' అనుకొంది.

''ఇంతకూ మీ ప్రేమ గురించి మీ అమ్మానాన్నల్తో చెప్పావా నువ్వు?'' కొంచెం సేపటి తర్వాత అడిగాడు.

''లేదు. వాళ్ళు ఒప్పుకొంటారని నమ్మకం నాకు లేదు''

''కానీ నీ ప్రియుడి మంచితనం మీద, నిజాయితీ మీద మాత్రం నీకు చాలా నమ్మకం. అసలు ఈ సురేష్ గురించి నీకెంత తెలుసు? ఏం తెలుసని బయలుదేరావు అతనితో? రేపు పెళ్ళి వెళ్ళాక అతను మంచివాడు కాదని, నిన్ను కొద్దిరోజులు వాడుకోవడానికే నిన్ను తీసుకొచ్చాడనీ తెలిసిందనుకో. అప్పుడేం చేస్తావు? మళ్ళీ నీ ఊరికి పోలేవు. అక్కడే బ్రతుకు సాగడానికి నీ చదువు సరిపోదు. పైగా మోసగింపబడ్డావని మనసులో బాధ. చెప్పమ్మా. ఆ పరిస్థితి వస్తే ఏం చేస్తావు?''

''ఆత్మహత్య చేసుకొంటాను'' వణుకుతున్న గొంతుతో అంది లక్ష్మి.

''అంతకంటే మీ అమ్మానాన్నల్తో హాయిగా ఉండిపోయుండొచ్చుగా. మీ అమ్మ ఒడిలో తలపెట్టుకొని టీవీ చూడొచ్చు. కాఫీ త్రాగుతూ మీ నాన్న చెప్పే కబుర్లెన్నో వినవచ్చు. కాలేజీలో స్నేహితురాళ్ళతో ఎన్నో ముచ్చట్లు చెప్పుకోవచ్చు. పెళ్ళి చేసే సమయం వస్తే నీ తల్లిదండ్రులు మంచి కుర్రాడికిచ్చి నీ పెళ్ళి చేస్తారు. అప్పుడు గౌరవంగా మనసులో ఎటువంటి భయం, బాధ లేకుండా హాయిగా నీ భర్తతో జీవనం సాగించవచ్చు''

వెక్కి వెక్కి ఏడవసాగింది లక్ష్మి. ఆమె తన తల్లిదండ్రులతో గడిపిన మధుర క్షణాలన్నీ గుర్తొచ్చి ఏడుస్తున్నదని అనుకొన్నాడు బాలు.

''అమ్మా.. ఏడవకు. సురేష్ లేస్తే బాగుండదు''

లక్ష్మి ఏడుపు ఆపి మౌనంగా కూర్చుంది. వీధి దీపాలు ఎక్కువ సంఖ్యలో కనిపిస్తూండటంతో నెల్లూరుకు దగ్గరౌతున్నామని తెలిసింది ఆమెకు.

లారీ ఆగడంతో సురేష్‌కు మెలకువ వచ్చింది.

''ఏమయింది'' కళ్ళు నలుపుకొంటూ అడిగాడు.

''నిద్ర వస్తూంది. టీ త్రాగాలి. మీరూ దిగండి. టీ తాగుదురుగాని''

''నెల్లూరు వచ్చిందా?''

''నెల్లూరు రాదు. మనమే నెల్లూరు చేరాలి. ఇంకో కిలోమీటరు దూరం ఉంది'' అన్నాడు నవ్వుతూ.

''మేం.. మనం ఎక్కడికెళ్తున్నామూ?''

''లేదు. బైపాస్ రోడ్డులో వెళ్తున్నాం. నెల్లూరులో మీకు పనేదైనా ఉందా?''


''లేదు. ఊరికే అడిగాను''


ముగ్గురూ టీ త్రాగారు. టీకి సురేష్ డబ్బులిచ్చాడు. టీ బంకు ప్రక్కనే ఎస్.టి.డి. బూత్ ఉండటం గమనించి ''నేను ఫోన్ కాల్ చెయ్యాలి. నువ్వు వెళ్ళి బండిలో కూర్చో'' అన్నాడు లక్ష్మితో.

''నాకు భయం. నేనూ నీతోనే ఉంటాను''

''డ్రైవర్ ఉన్నాడుగా. ఏం భయం లేదు. వెళ్ళు''

''నేను రావాలా?''





సి.ఎస్.చంద్రశేఖర్

''వినా... మీరు రావాల్సిన అవసరం లేదు. ప్లీజ్. నా మాట విను''

మరేం మాట్లాడకుండా లారీ దగ్గరికి వెళ్ళి నిలబడింది.

సురేష్ ఫోనులో మాట్లాడి బయటకొస్తూంటే బాలు అతనికి ఎదురొచ్చాడు.

''ఏమిటి?''

''మా ఆవిడకు ఫోన్ చేసి వస్తాను. మీరు బండిలో కూర్చోండి. ఆ అమ్మాయి భయపడుతూంది'' అన్నాడు బాలు.

''డబ్బులివ్వనా?''

''వద్దు. నా దగ్గర ఉన్నాయి''

బాలు లోపలికి వెళ్ళి రిసీవరు తియ్యబోతూ అక్కడ ఉన్న డైరీ లాంటి చిన్న పుస్తకాన్ని చూశాడు. పర్సనల్ టెలిఫోన్ డైరెక్టరీ అది. మొదటి పేజీల్లో సురేష్ అని రాసి ఉంది.

★ ★ ★

లారీ ఎక్కి సీటులో కూర్చుని ''సురేష్ బాబూ. ఈ డైరీ మీదేనా'' అని చేతిలో ఉన్న డైరెక్టరీని చూపాడు.

''అవును. అక్కడే వదిలేశానా? థాంక్స్'' అంటూ అందుకొని జేబులో పెట్టుకొన్నాడు.

లారీ స్పీడుగా వెళుతూంది. చల్లటి గాలికి సురేష్‌కు మళ్ళీ నిద్ర ముంచుకు రాసాగింది.

''నేను నిద్రపోతే ఫరవాలేదా?'' బాలును అడిగాడు.

''నిద్రపోండి''

''తోటి ప్రయాణీకులు నిద్రపోతే డ్రైవరు కూడా నిద్రపోయే ప్రమాదం ఉందని విన్నాను''

''ఆ మాట నిజమే. అయితే నాతో అలాంటి యిబ్బంది లేదు. మీరు నిశ్చింతగా నిద్రపోవచ్చు.''

అయిదు నిముషాల్లో సురేష్ నిద్రలోకి జారిపోయాడు.

''ఏమ్మా.. నీకూ నిద్ర వస్తూందా?'' లక్ష్మివైపు చూస్తూ అడిగాడు. తల అడ్డంగా ఊపింది లక్ష్మి.


''నిన్ను చూస్తే పెళ్లైళ్ళు లేని నా ఓ చెల్లెలిలా కనిపించావు. అందుకే నీ క్షేమం కోరి నేనో పని చేశాను. ది తప్పని తెలిసినా కూడా''

ఏమిటన్నట్టు చూసింది.

''సురేష్ ఫోన్ పెట్టి వచ్చాక, గా ఆవిడకు ఫోన్ చేయాలని వెళ్ళి రీ డయల్ చేశాను. సురేష్ స్నేహి కు లతో సురేష్ మాట్లాడినట్లే మా స్ట డాను. బాక్స్ తలుపు తెరిచి వాహ ం శబ్దం వల్ల నా గొంతు విని నా ప అనుమానం కలగకుండా చేశా . వాళ్ళ మాటల వల్ల సురేష్ నిన్ను ర స్నేహితుని గదిలో ఉంచుతాడని స్తుంది. వాళ్ళ అరుపులూ, కేరింతలూ ఏం గాంచే నాకు ఎందుకో అతనిపై అనుమాన నిస్తోంది'' అన్నాడు.

లక్ష్మి ఏం మాట్లాడ లేదు. తల వెనక్కి వాల్చి కళ్ళు మూసుకొని కూర్చుంది. బాలు స్పీడు పెంచాడు. పావుగంట తర్వాత-

''నేను ...




యింటి వెళ్ళిపోతాను. నన్ను బస్సు ఎక్కించండి ప్లీజ్ అంటూ రెండు చేతులూ జోడించింది.

''సురేష్‌తో చెన్నై వెళ్ళవా?''

''వెళ్ళను. నన్ను కావలికి చేర్చే ఏర్పాటు చేయండి'' అంది ఏడుస్తూ.

''కావలి వచ్చింది. మీ యిల్లెక్కడో చెప్పు?''

''కావలి వచ్చిందా? ఇది గూడూరు కాదా?'' ఆశ్చర్యంగా అడిగింది.

''కాదు. నేను చెప్పింది విన్నాక నువ్వు మనసు మార్చుకొని మీ యింటికి తీసుకెళ్ళమని నన్ను అడుగుతావని నాకు తెలుసు. అందుకే బండిని వెనక్కి త్రిప్పాను''

ఆమెను యింటి దగ్గర దింపి ఓ కాగితం



ఆమె చేతిలో పెట్టాడు.

''మీ మేలు ఈ జన్మలో మరచిపోలేను'' మళ్ళీ అతనికి రెండు చేతులూ జోడించి నమస్కరించింది. తర్వాత దగ్గరగా వేసి ఉన్న తలుపు తీసుకొని తలుపు గడియ వేసి యింట్లోకి వెళ్ళింది. తల్లీ తండ్రీ నిద్రపోతున్నారు. 'తను యిల్లు వదలి వెళ్ళిన విషయం వీళ్ళకు తెలియదు. థాంక్ గాడ్'' అనుకొని బాత్‌రూమ్‌కెళ్ళి ముఖం కడుక్కొని బాలు యిచ్చిన కాగితం తీసి చదవసాగింది.

''చెల్లెమ్మా! నన్ను క్షమించు. నేను సురేష్ స్నేహితులతో మాట్లాడానని నీతో అబద్ధం చెప్పాను. సురేష్ మంచి వాడు కావొచ్చు, చెడ్డవాడూ కావొచ్చు. కానీ నువ్వు అలా తల్లిదండ్రులకు చెప్పకుండా బయలుదేరడం తప్పు. నేనూ నా భార్యను ప్రేమించి తీసుకొచ్చి పెళ్ళి చేసుకొన్నాను. క్రమశిక్షణకు ప్రాణం యిచ్చే ఆమె తండ్రి ఆ నిజం జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆ తర్వాత మా పెద్దలూ, ఆమె పెద్దలూ మమ్మల్ని తమలో కలుపుకొని ఆదరించారు. అయితే పోయిన ఆమె తండ్రి తిరిగి రాడు కదా. తన వల్లే తన తండ్రి పోయాడన్న బాధ యిప్పటికీ ఆమెను కలవరపెడుతూనే ఉంది. ఆ బాధ నీకు ఉండకూడదని నేనిలా చేశాను. అయితే సురేష్ టెలిఫోన్ డైరక్టరీ నుంచి ఓ నెంబరు ఎన్నుకొని నన్ను నీ అన్నగా పరిచయం చేసుకొని మీ పెళ్ళికి అతని తల్లిదండ్రుల స్పందన ఎలా ఉంటుందని అడిగాను. వాళ్ళు డబ్బున్న అహంకారులని, నిన్ను తమ యింట్లో అడుగుపెట్టనిచ్చే ప్రసక్తే లేదని, సురేష్ యిప్పటికీ తల్లిని చూసి బెదురుతుంటాడని చెప్పారు. అందువల్ల నా సలహా ఏమిటంటే మీరిద్దరూ చదువు పూర్తి చెయ్యండి. సురేష్‌కు ఉద్యోగం వచ్చాక కావలికి వచ్చి మీ తల్లిదండ్రులతో మాట్లాడమను. వాళ్ళూ ఎంతో సంతోషంగా ఒప్పుకొంటారు మీ పెళ్ళికి.

సురేష్‌కు నేను నచ్చచెప్పి చెన్నై వాపసు పంపిస్తాను. మళ్ళీ యింకోసారి యిలా చేయవని నమ్ముతూ నీ అన్నయ్య.

బాలు.

మరోసారి బాలుకు మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకొని, తల్లి ప్రక్కన పడుకొంది లక్ష్మి. నిద్రలో తల్లి లక్ష్మిపై చెయ్యి వేసి దగ్గరకు తీసుకొంటే తనూ తల్లిని కౌగలించుకొని పడుకొంది నిశ్చింతగా.

★ ★ ★


నెల్లూరు చేరిన తర్వాత సురేష్ నిద్రలేచాడు.

## కోరిక

**ఇప్పుడు మామూలు సినిమాలు కూడా విదేశాల్లో ఎక్కువ రోజులు షూటింగ్ జరుపుకుంటున్నాయి. అలాంటిది అందాలతారలు నటించే చిత్రాల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దియామీర్జా, డినోమోరియా, షీతల్ మల్లార్, ఆశిష్ చౌదరి నటిస్తున్న కొత్త చిత్రం 'కభీ ఖీ కహీ ఖీ' స్విట్జర్లాండ్, స్కాట్లాండ్‌లలో షూటింగ్ పూర్తిచేసుకుంది. విదేశాల్లో షూటింగ్ అంటే తనకెంతో ఇష్టం అని చెప్పే దియాకి స్విట్జర్లాండ్ చూడాలన్న కోరిక ఇలా తీరినట్టుంది.**

ప్రక్కన లక్ష్మి లేకపోవడం చూసి ''లక్ష్మి ఏది?'' అని కంగారుపడుతూ బాలును అడిగాడు.

''మీరు నిద్రపోగానే తల్లిదండ్రులను తలచుకొని ఏడవసాగింది. తను యింటికి వెళ్ళిపోతానని, బస్సు ఎక్కించమని కోరింది. నాకు జాలి వేసి మళ్ళీ కావలి వరకూ వెళ్ళి ఆమె యింటి దగ్గర వదిలాను''




''యూ ఫూల్. ఎంత పని చేశావురా? బుద్ధి లేకుండా నీ లారీ ఎక్కాను. పడ్డ శ్రమంతా వేస్ట్ అయిపోయింది. నిజంగా బస్సు ఎక్కించావా లేక నువ్వే ఏమైనా చేశావా ? చెప్పు?''

''నేను నిజమే చెప్పాను. నమ్మడం, నమ్మకపోవడం మీ యిష్టం'' అన్నాడు బాలు.

సురేష్ బాలును నోటికి వచ్చినట్లు తిట్టసాగాడు.

లారీ ఆగింది. బాలు క్రిందకు దిగాడు. సురేష్ కూడా దిగి-

''చెప్పరా ఆ అమ్మాయినేం చేశావు? నిజం చెప్పకుంటే పోలీస్ రిపోర్ట్ యిస్తాను. నీ లారీ నెంబరు యిచ్చానంటే నువ్వెక్కడున్నా పోలీసులు పట్టుకుంటారు. మా నాన్నగారి పరపతి గురించి నీకు తెలీదు'' అన్నాడు ఆవేశంగా.

బాలు తీక్షణంగా సురేష్ వైపు చూశాడు ఓ క్షణం. మరుక్షణం సురేష్ చెంప పగిలిపోయింది.

''చెప్పరా కంప్లైంటు. ఏమని యిస్తావు? ఆ సంఘం తెలియని అమ్మాయిని కవ్వించి లేపుకొచ్చాను. ఆమె కనిపించడం లేదని యిస్తావా? అయినా మూతిమీద మీసమైనా యింకా సరిగ్గా మొలవలేదు నీకు. అప్పుడే పెళ్ళాం కావాల్సి వచ్చిందా? నయాపైసా సంపాదన లేదు. కాపురం పెడతావా? ప్రక్కన ఆ అమ్మాయి ఉందా లేదా అని కూడా తెలియనంత మొద్దునిద్రపోయే నువ్వు ఆ అమ్మాయికి ఏం రక్షణ యిస్తావు? ఎలాంటి బాధ్యత నిర్వహిస్తావు? వెళ్ళు. అదిగో నెల్లూరు బస్టాండు. బస్సు ఎక్కి చెన్నై వెళ్ళిపో. చదువు పూర్తి చేసుకొని, ఉద్యోగం తెచ్చుకొని, అప్పటికీ నీకు యింకా లక్ష్మి మీద ప్రేమ ఉంటే కావలికి వెళ్ళి ఆమె తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్ళి చేసుకో. వాళ్ళు ఒప్పుకోకపోతే ఈరోజు చేయబోయిన పని ఆరోజు చెయ్యి. బై'' అంటూ లారీ వైపు కదిలాడు.

వెళ్తున్న అతన్నే చూస్తుండిపోయాడు సురేష్.

లారీలో కూర్చొని- ''లక్ష్మి వాళ్ళింట్లో క్షేమంగా ఉంది. నీకు అనుమానముంటే బస్టాండులో ఎస్.టి.డి. బూత్ ఉంటుంది. ఫోన్ చేసి కనుక్కో. అంతవరకూ నేను యిక్కడే ఉంటాను'' అని లారీ ఇగ్నిషన్ కీస్ సురేష్‌కు యివ్వడానికి చేయి చాచాడు.

సురేష్ కూడా చేయి చాచాడు. కీస్ అందుకోవడానికి కాదు, అతని చేయి అందుకోవడానికి.

''సారీ.. నేను చేసింది తప్పే. నాకు ఉద్యోగం వచ్చాక మా అమ్మానాన్నల్ని ఒప్పించి లక్ష్మిని పెళ్ళి చేసుకొంటాను. మీ వల్ల మా యిద్దరికీ మంచి జరిగింది. మాలో ఆందోళనా, తప్పు చేస్తున్న ఫీలింగ్ పోయింది. ఐ యామ్ గ్రేట్ ఫుల్ టు యూ'' అన్నాడు షేక్‌హేండ్ యిస్తూ.

''గాడ్ ఈజ్ గ్రేట్. యు మస్ట్ బి థాంక్‌ఫుల్ టు హిమ్''

సురేష్ బాలు వైపు ఆశ్చర్యంగా చూస్తూ-''మీరు ఎంతవరకూ చదువుకొన్నారు?'' అని అడిగాడు.

''ఎం.ఏ. చదివాను. అంతకంటే ఎన్నో జీవితాల్ని చదివాను. ఎవరైనా చేతులారా తను జీవితాల్ని నాశనం చేసుకొంటూంటే చూస్తూ ఉండలేను. నేను వస్తాను. బై''

లారీ కదిలింది. సురేష్ చెయ్యి ఊపసాగాడు వీడ్కోలు చెబుతూ. తర్వాత అటువంటి మంచి మనిషిని తిట్టినందుకు పశ్చాత్తాపపడుతూ బస్టాండు వైపు నడిచాడు సురేష్.

❁

## చూడాల్సిందే

**జీవితం, వ్యాపారం రెండూ నాణానికి రెండు పార్శ్వాల వంటివి. ఎప్పుడూ రొటీన్ చిత్రాలతో విసిగిపోయేవారికి తన చిత్రం డిఫరెంట్‌గా ఉంటుందని చెబుతోంది మల్లికా షెరావత్. గోవింద్ మీనన్ దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త చిత్రం 'కిస్ కిస్కీ కిస్మత్' చిత్రం ప్రేక్షకులకి ఇలాంటి అనుభూతినే ఇస్తుందంటున్నారు చిత్ర నిర్మాత, దర్శకులు. స్టాక్ మార్కెట్, గాసిప్స్, స్కాండల్స్, రొమాన్స్ అన్నీ కలగలిసిన డిఫరెంట్ మూవీ ఇది అంటున్నారంతా. అన్నట్టు కట్టిపడేసే రొమాంటిక్ సన్నివేశాలు ఈ చిత్రానికి హైలైట్ అంటున్నారు. ఈ చిత్రంలో రతీ అగ్నిహోత్రి, టీనూ ఆనంద్ తదితరులు నటిస్తున్నారు. కొత్త చిత్రంతో జనాన్ని మల్లికా ఎలా మెప్పిస్తుందో చూడాల్సిందే.**

